ప్రభుదాసుకు నివాళులర్పించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం చిన్నకాకాని గ్రామంలోని సీపీఐ సీనియర్ నాయకులు కుక్కమళ్ళ ప్రభు దాసు(65) గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, యార్లగడ్డ వెంకటేశ్వర రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో సీపీఐ నాయకులు బొర్రా మల్లికార్జునరావు, కటారి జేసుదాస్, పొదిలి మరియదాసు తదితరులు ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ చట్టాలను అమలు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఎస్సీ, ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజాసుందర్ బాబు అన్నారు. స్థానిక అంకమ్మ నగర్ ఇద్వా కార్యాలయం నుంచి ఊరేగింపుగా బాధితులతో కలిసి కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. రాజాసుందర్ బాబు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎస్సీ ఎస్టీలపై జరిగిన దాడులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే పరిష్కరించగలు గుతారన్నారు. ఎన్నికల సందర్భంగా జరిగిన సంఘటనలోని బాధితు లకు కూడా ముఖ్యమంత్రి మంచి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమాజం లో అంటరానితనం అత్యాచారాల రూపుమాపేందుకు కోసం పౌర హక్కులను కాపాడేందు కోసం జస్టిస్ పున్నయ్య 42 సిఫార్సులను అమలులోకి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పిల్లి రాజు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు కోటేశ్వరరావు, వేల్పురి మరియరాణి జోత్స్న, విజయ శాంతి కుమారి, సాగర్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

సీడ్ యాక్సిస్ రోడ్డులో ప్రమాదం

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరు మండలంలోని లింగాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం నెక్కల్లు గ్రామానికి చెందిన సుబ్బారావు(35)గా తెలిపారు. ద్విచక్ర వాహనంపై విజయ వాడ వెళు న్నప్పుడు కుక్క అడ్డు రావడంతో ద్విచక్రవాహనం నడుపు తున్న వ్యక్తి సడన్ బ్రేక్ వేశారు. వెనుక కూర్చున్న సుబ్బారావు ఎగిరి డివైడర్‌పై పడటంతో తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

బ్రాహ్మణ కోడూరు వద్ద కారు బోల్తా

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండల పరిధిలోని ప్రధాన రహదారి జీబీసీ రోడ్డు బ్రాహ్మణ కోడూరు అడ రోడ్డు వద్ద మంగళవారం గుంటూరు వైపు నుంచి బాపట్ల వైపు అతివేగంతో వస్తున్న కారు ప్రమాదవశాత్తు పంట కాలులోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. స్థానికులు పొన్నూరు రూరల్ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిసింది.

'రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు' కోటి రూ. విరాళం అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జీజీహెచ్ ఆవరణలో శరవేగంగా నిర్మాణం జరుగుతున్న 'మాతా శిశు సంరక్షణ కేంద్రం' అభివృద్ధికి కోటి రూపాయల విరాళాన్ని రోటరీ క్లబ్ అఫ్ గుంటూరు ప్రకటించడం అభినందనీయమని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ కొనియాడారు. మంగళవారం ఆసుపత్రిలోని పాత ఓపి వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష రూపాయల విలువగల సిమెంట్ బల్లలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిపై నమ్మకంతో రోగులు, వారి సహాయకులు వస్తున్నారని, వారికి అవసరమైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ 3 వేల నుంచి 4 వేల మంది వస్తున్నారని, రోగుల కోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అధ్యక్ష కార్యదర్శులు గాలి సుబ్బారావు, పీవీ సత్యనారాయణ, చదలవాడ రఘు, ఎల్.చంద్రశేఖరన్, కెవీ భాస్కరరావు, జగదీశ్, 6వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ పోతురాజు సమత, ఎం.శ్రీనివాసరావు, బ్రహ్మం, సంతోష్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పొన్నూరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని చేబ్రోలు సెక్టార్ సూపర్‌వైజర్ శేషమ్మ అన్నారు. సోమవారం అక్షయ తృతీయ కార్యక్రమంలో భాగంగా చేబ్రోలు సూర్యదేవర ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహ చట్టంపై వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బస్ బేలను నిలుపుదల చేయాలి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో బస్ బేల నిర్మాణానికి ఇచ్చిన అనుమతులను నిలుపుదల చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. స్థానిక గాంధీ పార్క్ వద్ద నిర్మిస్తున్న బస్ బే వద్ద ఏఐటీయూసీ జెండాను మాల్యాద్రి మంగళవారం ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఆర్టీసీ బస్సులు లేకపోయినప్పటికీ 20 బస్ బేలు నిర్మించడానికి నగరపాలక సంస్థ అధికారులు అనుమతులు ఇవ్వడం, అలాగే గతంలో నిర్మించిన బస్ షెల్టర్లను తొలగించడం దుర్మార్గమన్నారు. బస్ బేల కారణ ంగా గాంధీ పార్క్ వద్ద వివిధ వృత్తులలో జీవనం కొనసాగించుకుంటున్న వారందరూ జీవనోపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక అవసరం లేని బస్ బేలను నిలువుదల చేయాలని ఇప్పటికే స్థానికులు కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. కోర్టు కూడా స్టే విధించడం జరిగిందని గుర్తుచేశారు. బస్ బేల నిర్మాణాన్ని చేపట్టడం అధికారుల కాసుల కక్కుర్తికి నిదర్శనమని విమర్శించారు. వెంటనే బస్ బేల అనుమతులను రద్దు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఆటో యూనియన్ నగర కార్యదర్శి మంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఉన్న ఆటో స్టాండ్‌ను బడా వ్యక్తుల ప్రయోజనాల కోసం తొలగించడం సరైంది కాదని అన్నారు. చిరు వ్యాపారుల సంఘం నేషనల్ ఈసీ మెంబర్ ధూపాటి వెంకట రత్నం మాట్లాడుతూ చిరు వ్యాపారులకు చట్టం ఉన్నప్పటికీ చట్టాలను తుంగలోతొక్కి బస్ బేలకు అనుమతులు ఇవ్వడం దుర్మార్గమని, నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు, ఆటో యూనియన్ నగర అధ్యక్షులు కూరాకుల రాంప్రసాద్, నూతలపాటి వెంకటేశ్వరరావు, సాంబశివరావు, రవి బాబు, వెంకటరమణ, రాహంతుల్లా, నరేష్ రెడ్డి, బషీర్, ఆలే సుబ్బారావు, సాంబశివరావు, బుల్లిబాబు, శ్రీకాంత్, వెంకటకృష్ణ, నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాదర్బార్'కు నూతన ఒరవడి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లిలోని నివాసం లో విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' నూతన ఒరవడితో ముందుకు సాగు తోంది. సమస్యలు విన్నవిం చేందుకు వచ్చిన ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తున్నారు. వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నారు. గత ప్రభు త్వంలో సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన వారిని బారికేడ్లతో నిలువరించి అనేక ఇబ్బందులకు గురిచేశారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ప్రతిఒక్కరిని నేరుగా కలిసి విజ్ఞప్తులను స్వీకరించ డంతో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. 14వ రోజు ప్రజా దర్బార్‌కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కొంతమంది ఆయాలు, పారిశుద్ధ్య కార్మికులను గత ప్రభుత్వం అర్థాంతరంగా తొలగించిందని, ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని విజయవాడకు చెందిన ఏపీజీసీఏఎస్ యూనియన్ ప్రతినిధులు నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తిచేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి కిస్నా సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల జీతం బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేసీ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

గంజాయి అరికట్టడంపై దృష్టి సారించాలి : ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు బానిసలు అయ్యి అనేక మంది యువత తమ జీవితాన్ని నాశనం చేసుకొని సామాన్య ప్రజల పై దాడులకు పాల్పడుతున్నారని వీరిని కట్టడి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం నల్లచెరువు 19వ డివిజన్ లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనేక మంది మహిళలు తమ డివిజన్‌లో వీధి దీపాలు, డ్రైన్ల సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవికి దృష్టికి తీసుకొనిరాగా, ఈ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పోలీసు అధికారులు వెంటనే దీని మీద దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. రాళ్లబండి రామరాజు, తెలుకుట్ల హనుమాయమ్మ, రహీం, చంద్రగిరిబాబు పాల్గొన్నారు.

అవమానంగా గరికిపాటి ఉపన్యాసం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గరికిపాటి నరసింహారావు ఉపన్యాసాలు ఆధ్యాత్మిక జీహాద్‌ను ప్రోత్సహిస్తున్నట్టుగా ఉన్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ)పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆరోపించారు. హిందూ మత ప్రచారకుడుగా అనతికాలంలోనే ఒక ముద్ర వేసుకున్న గరికిపాటి ఈ మధ్య అతని ప్రసంగాలు మతోన్మాద ఉగ్రవాద చర్యలను ప్రోత్సహించే విధంగా ఉంటున్నాయని ధ్వజమెత్తారు. గరికిపాటి ఉపన్యాసాలు హిందూ పురాణ ఇతిహాసాలను, చారిత్రక సాహిత్యాలను అవమానించే విధంగా ఉంటున్నాయని విమర్శించారు. గరికిపాటి ఉపన్యాసాల్లో ఎక్కువ శాతం హిందూధర్మ యుగ పురుషులను, దేవతామూర్తులను ఎక వచనంతో శంభోది స్తున్నారని పేర్కొన్నారు. భారతీయుల ఆరాధ్య ప్రాణి, దైవ సమానం అయిన గోవు ఒక జంతువు మాత్రమేనని, పూజించనవసరం లేదని చెప్పటం ఎంతవరకు సబబు అని ప్రశ్నిం చారు. అసలు గోవుకు అంత ప్రాధాన్యత ఇవ్వనవసరం లేనట్టుగా ఒక హిందూ ప్రచార కర్త హోదాలో యావత్ హిందూ సమాజం మనో భావాలు దెబ్బతినే విధంగా ఎందరెందరికో వీడియో సందేశాలుతో ప్రచారం చేయటం వెనుక గరికిపాటికి సొంత ప్రయోజనం దాగి ఉందని ఆరోపించారు.

ఎన్నికల హామీలు అమలుకు చంద్రబాబు శ్రీకారం : శ్రావణ్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: టీడీపీ,జనసేన, బీజేపీ కూటమి ఎన్నికల హామీలను అధికారం లోకి వచ్చిన నెలలోనే అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని, ఉచిత ఇసుక పాలసీతో సామాన్యులకు భారీ ఊరట లభించిందని పేదల సొంతింటి కల తీరనుందని జిల్లా టీడిపి అధ్యక్షుడు, తాడికొండ శాసనసభ్యుడు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే తెలుగుదేశం కూటమి విధానమని, పారదర్శకత, ముందుచూపుతో ఇసుక పాలసీని రూపొందించారన్నారు. వైసీపీ హయాంలో ఇసుక మాఫియా దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాసరి రాజామాష్టారు , దామచర్ల శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేతలపై దాడులు ఆపాలి : నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ వారు వైసీపీ నేతలు, కార్యకర్తలు, పార్టీ కార్యాలయాలపై దాడులకు పాల్పడుతున్నారని గుంటూరు తూర్పు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త షేక్.నూరిఫాతిమా ఆరోపించారు. సోమ వారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో నగరంలోని మల్లికార్జునపేటలో ఉన్న డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు కార్యాలయంపై దాడి జరిగిన నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీని నగరంలో ఉన్న కార్పోరేటర్లతో కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఘటనపై సీసీ కెమెరాల ఆధారాలతో స్థానిక అరండల్‌పేట పోలీస్ స్టేషన్‌లో పార్టీ నేతలు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. టీడీపీ నేతలు ఇలాంటి దాడులను ఆపాలని, లేనిపక్షంలో వైసీపీ శ్రేణులు, కార్య కర్తలు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వైసీపీ కార్పొరేటర్లు అగ్గిపెట్టి రాజు రమ్య, మర్రి అంజలీ సత్యం, పోలవరపు జ్యోతి వేంకటేశ్వరరావు, ఎలిక శ్రీకాంత్, కేసరి సుబ్బులు, చిదార్ల రాజేష్, సాల్మన్, రాజశేఖర్, నంబూరి మహేష్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం సక్రమంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం సక్రమంగా అందించటంతో పాటు వారి ఆరోగ్యంను ఆషా, ఏఎన్ఎం, మహిళా పోలీస్‌లను సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారు లతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎత్తుకు తగిన బరువు, నిర్దేశించిన ఎదుగుదల లేని చిన్నారులపై అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని ప్రతి రోజు వారు పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాలు, చిన్నారులపై లైంగిక దాడులు నివారించేందుకు విస్తృత స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. సమావేశంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి ఎం.ఉమాదేవి, నోడల్ అధికారి శ్రీవాణి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్ విజయ కుమార్, సీడీపీఓలు పాల్గొన్నారు.

నాల్గవ గణిత విభాగం అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో నాలుగవ అంతర్జాతీయ గణిత విభాగ సదస్సును బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ప్రముఖ ఎన్ఐటీ తిరుచురాపల్లి నుంచి డాక్టర్ వి.లక్ష్మణ గోమతి నయగమ్ హాజరై గణితం ఆవశ్యకతను ఇతర విభాగాలతో అనుసంధానమైన సమస్యల మీద ప్రసంగించారు. కేరళ విశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ జి.సురేష్ సింగ్ గౌరవ అతిథిగా హాజరై రాబోయే రోజుల్లో గణిత శాస్త్రవేత్తలు అవసరం చాలా ఉందని నొక్కిచెప్పారు. కేఎల్‌యూ ప్రో ఛాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావు మాట్లాడుతూ వైద్యులు వారి వృత్తిలో రోగులను పరీక్షించి వ్యాధిని నిర్ధారించుటలో గణితం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, సదస్సు కన్వీనర్ డాక్టర్ కె.రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుక పాలసీ... రాష్ట్ర ప్రగతికి బాట

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో మంగళ వారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెలరోజులలో అమల్లోకి తీసుకొచ్చాం'న్నారు. ఉచిత ఇసుక పాలసీ అమలుతో... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తుందన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందు బాటులో ఉండాలన్నదే టీడీపీ విధానమని అన్నారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వం ఇసుక మాఫియాను నడిపిందని ఆరోపించారు. ఒక్క ఇసుక కుంభకోణం ద్వారానే రూ.50 వేల కోట్లకు పైగా కొల్లగొట్టారని మండిపడ్డారు. వైసీపీ నేతలు స్వయంగా ఇసుకాసుర అవతారమెత్తి దోచుకున్నారని, వారు మింగేసిన ఇసుకతో దాదాపు 10 లక్షలకు పైగా ఇల్లు కట్టుకునేవారని అన్నారు. పారదర్శకత, ముందుచూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబు సెండ్ పాలసీ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉచిత ఇసుక విధానం వల్ల ఎన్నో లక్షల కుటుంబాలకు ఉపాధి లభిస్తుందని చెప్పారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఇసుక నిల్వలను కలెక్టర్, ఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర-తుళ్లూరు : తుళ్లూరు మండలంలోని లింగాయపాలెం ఇసుక రీచ్‌ని గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ తుషార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఐదు స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక ఆధార్ కార్డ్‌పై రోజుకు 20 టన్నులు మాత్రమే ఇస్తారని చెప్పారు. తాళ్లయపాలెం, లింగాయపాలెం, గుండిమెడ, మున్నంగి, కొల్లిపర స్టాక్ పాయింట్లు ఉన్నాయని తెలిపారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, లారీల వారి సమస్యలు, రవాణా ఎలా జరుగుతుంది అనే విషయాలు అడిగి తెలుసుకున్నారు. స్టాక్ పాయింట్లలో వెహికల్ లోడింగ్ చేయడానికి 20 నిమిషాలు సమయం పడుతుందని లోడింగ్ త్వరగా చేసేందుకు మరిన్ని యంత్రాలు ఏర్పాటు చేసేలా చూస్తామని తెలిపారు. లింగాయ పాలెంలో గతంలో మనుషులు ఇసుక లోడింగ్ చేసే వారని తన దృష్టికి వచ్చిందని, స్టాక్ పాయింట్ ఇసుక ఐపోన తరువాత, రీచ్‌లలో ఇసుక మొదలవుతుందని చెప్పారు. ఇసుక కూలీలలో ఉపాధి లేని వారికి ఉపాధి కలిగించేలా మైనింగ్ శాఖ వారికి సూచనలు ఇచ్చారు. తాళాయిపాలెం, లింగాయ పాలెం స్టాక్ పాయింట్‌లలో 6 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక విధానంలో నిర్ణయించిన రవాణా ఛార్జీలు

- గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జిల్లాలోని వివిధ ఇసుక రీచ్‌ల నుంచి జిల్లాలో వివిధ ప్రదేశాలకు ఇసుక రవాణా చేసేందుకు ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా రవాణా ఛార్జీలను నిర్ణయించినట్లు గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం పేర్కొన్నారు. ప్రభుత్వ ఉచిత ఇసుక రవాణా పథకంలో భాగంగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆదేశాలకు అనుగుణంగా ఆయన కార్యాలయంలో జిల్లా లారీ, ట్రాక్టర్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు.

రవాణా ఛార్జీల వివరాలు : ఇసుక రీచ్‌ల నుంచి 15 కి.మీ దూరానికి 6 టైర్ల వాహనానికి (18 టన్నులు)రూ.2వేలు, 10 టైర్ల వాహనానికి (18 టన్నులు) రూ.3వేలు, 12 టైర్ల వాహనానికి (21 టన్నులు)రూ.4వేలు, ట్రాక్టర్ (5టన్నులు)రూ.1500, అలాగే 16 నుంచి 30 కి.మీ దూరానికి 6 టైర్ల వాహనానికి రూ.3,500, 10 టైర్ల వాహనానికి రూ.5వేలు, 12 టైర్ల వాహ నానికి రూ.6వేలు, ట్రాక్టర్ విత్ ట్రైలర్‌కు రూ.2,400, అదేవిధంగా 31 నుంచి 45 కి.మీ దూరానికి 6 టైర్ల వాహనానికి రూ.4,500, 10 టైర్ల వాహనానికి రూ.7,500, 12 టైర్ల వాహనానికి రూ.8వేలు, ట్రాక్టర్ విత్ ట్రైలర్‌కు రూ.3 వేలు, అలాగే 46 నుంచి 60 కి.మీ దూరానికి 6 టైర్ల వాహనానికి రూ.5, 500, అలాగే 10 టైర్లు, 12 టైర్ల వాహనాలకు రూ.7.50, ట్రాక్టర్‌కు రూ.12 చొప్పున నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. లారీ, ట్రాక్టర్ యజమానులు తమ వాహనాల వివరాలను డీఎంజీ వెబ్‌సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని షేక్.కరీం సూచించారు.

మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి కలిసిన ముదిగొండ ప్రకాష్

విశాలాంధ్ర-తాడేపల్లి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని వారి క్యాంపు కార్యాలయంలో వైసీపీ తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగొండ ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ కోసం చేసిన సేవలను జగన్‌మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.

కలెక్టర్‌ను కలిసిన మధుబాబు, యూనియన్ నేతలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు, కమిటీ సభ్యులు మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. మధుబాబు మాట్లాడుతూ తమరు గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా విధులు నిర్వహించిన సమయంలో నగరపాలక సంస్థలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులందరూ సుఖసంతోషాలతో జీవించారని, వారికి సకాలంలో జీతాలు అందే విధంగా కృషి చేశారని గుర్తుచేశారు. అంతేకాకుండా క్రైస్తవ కార్మికులు అడగగానే వారి మనోభావాలు గుర్తుతెరిగి నగరపాలక సంస్థ తరఫున సెమీ క్రిస్మస్‌ను తమరే ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా కార్మికులకు ప్రభుత్వాలు జీతాలు పెంచే క్రమంలో ఇచ్చే ఉత్తర్వులు ఆలస్యం చేయకుండా వెంటనే అమలుపరిచి కార్మికుల సంక్షేమానికి కృషి చేశారని అన్నారు. ఏటీ అగ్రహారం రిజర్వాయర్ కార్మికులు, ఎంపీహెచ్ఏ మేల్, ఫిమేల్ కార్మికులు, కమిటీ సభ్యులు ఏసుబాబు, యాకోబు, విలియంలు పాల్గొన్నారు.

జీజీహెచ్‌కు 60 కుర్చీలను అందజేత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం మరువలేమని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. ఏపీ ఆర్య వైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో రూ.25 వేలు విలువ గల 60 కుర్చీలను సూపరింటెం డెంట్‌కు అందించారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దాతలు విరాళంగా ఇచ్చే వస్తువులను సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్ఓడి డాక్టర్ ఎం. సుబ్బారావు, మహిళా విభాగం కె శైలజా రాణి, ఎం.రాధ, పోలిశెట్టి యామిని, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ 7వ జిల్లా న్యాయస్థానం, ఒంగోలు

M.V.O.P. 40/2023

Between:
మాచర్ల హైమావతి - వాది
మరియు
పి.హెచ్.సుబ్బారావు - ప్రతివాది
టు
ఆర్.2) తుమ్మ వెంకట నారాయణరెడ్డి, తండ్రి తిరుపతిరెడ్డి, హిందూ, వయస్సు 52 సంవత్సరాలు, ఆర్/ఓ., డోర్ నెం. 18-40-58/1, రెడ్డి బజార్, సంగడిగుంట, గుంటూరు, గుంటూరుజిల్లా.

పై నెంబర్ గల కేసులో రెండవ ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపినకాని నోటీసు తీసుకోకుండా కాలయాపన చేసి ఉన్నందున ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. కావున పై నెంబర్ కేసులో లారీ నెం. **AP07TH 7299** నకు యజమాని అయిన మీరు సదరు వాహనముతో ప్రమాదం జరిగినందున మృతి చెందిన **మాచర్ల నాగార్జున గారి** వారసులు నష్టపరిహారం కోరుతూ పై నెంబర్ కేసును దాఖలు చేసినారు. ఈ కేసులో మీ హాజరు నిమిత్తం **తేది : 31-7-24** వాయిదా వున్నది. కావున **తేది: 31-7-24 ఉదయం 10.30ని॥లకు** పై తెలుపబడిన న్యాయస్థానం ఎదుట మీరు స్వయంగాకాని మీ తరఫున రెప్రజెంటేటీవ్ ద్వారాకాని న్యాయవాది కాని హాజరై తమ వాదనలు తెలియచేసుకోవలసిందిగా కోరడం అయినది. అట్లుకాని యెడల మీ వరోక్షమున చట్ట ప్రకారం కేసు తీర్మానించెదరని తెలియచజేయడమైనది.

వాయిదా తేది : 31-7-2024
(ఈ నోటీసు కోర్టువారి ఆదేశాలు మేరకు జారీ చేయడం అయినది)

ఇట్టా రామారావు, షేక్ మౌలాలీ,
పిటీషనర్స్, న్యాయవాదులు, ఒంగోలు

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు 7వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో
O.S.No. 47/2013

కాకర్ల మణికంఠ రేవంత్ చౌదరి మరియు ఇతరులు - **Plaintiffs**
వర్సెస్
కాకర్ల ప్రత్యూష చౌదరి మరియు ఇతరులు - **Defendants**

To
1వ ప్రతివాది: కాకర్ల ప్రత్యూష చౌదరి, **తండ్రి లేటు మోహన్‌రావు,** వయస్సు: 28 సం॥లు, హిందూ, ఇరుకుపాలెం గ్రామం, ముప్పాళ్ళ మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలో మీరు **1వ ప్రతివాది** అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం విశాలాంధ్ర డైలీ పేపరు గుంటూరు జిల్లా ఎడిషన్‌లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప **తేది: 23-07-2024, ఉదయం 10:30 గం॥లకు** మీరుగానీ, మీ తరఫున లాయరు గానీ కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన దావాలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన దావాను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

పంగులూరి గోవిందయ్య,
వాది తరఫున న్యాయవాది,
బాలాజీ నగర్, ఒంగోలు.
ఒంగోలు, తేది : 2-7-2024

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 486/2021
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)

Between :
UCO BANK, Main Branch,9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P. - 522 002. Rep. by its Assistant General Manager. ....Applicant
AND
M/s. Favorite Enterprises, Rep. by its Proprietor and Others. ....Defendants

To:
D-1: M/s. Favorite Enterprises, Rep. by its Proprietor Kasina Surya Prakash Reddy, Dr.No.19-9-203, Kamma Seshaiah Grounds, Etukuru Road, Guntur - 522 017.
D-2: Kasina Surya Prakash Reddy, S/o.Rama Krishna Reddy,R/o. Dr.No.25-16-48/A, 12/3th Line, Srinivasa Rao Thota,Opp. Tobacco Board, Guntur- 522 004.
D-3: Shaik Sabeeha Banu,W/o.Kasina Surya Prakash Reddy (Guarantor & Mortgagor),R/o.Dr.No.25-16-48/A, 12/3th Line, Srinivasa Rao Thota, Opp. Tobacco Board, Guntur- 522 004.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **24-07-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 449 / 2022
(Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993)

Between :
Union Bank of India,(e-Andhra Bank), Kannavarithota Branch,Rep. by its Senior Manager,Kannavarithota, Guntur. ....Applicant
AND
Vemuri Suresh Babu, S/o.Samba Siva Rao (Borrower) and Others. ....Defendants

To:
D-1: Vemuri Suresh Babu, S/o.Samba Siva Rao (Borrower),R/o.Dr.No.3-179,Ananthavarappadu Village,Vatticherukuru(Md), Guntur - 522 017.
D-2: Vemuri Swapna,W/o.Suresh Babu(Co-Borrower),R/o.Dr.No.3-179, Ananthavarappadu Village,Vatticherukuru (Md),Guntur-522 017.
D-3: Vemuri Samba Siva Rao, S/o. Subbaiah (Co-Borrower),R/o.Dr.No.3-179, Ananthavarappadu Village,Vatticherukuru Mandal, Guntur - 522 017.
D-4: Vemuri Siva Kumari, W/o. Samba Siva Rao (Co-Borrower),R/o.Dr.No.3-179, Ananthavarappadu Village,Vatticherukuru Mandal, Guntur- 522 017.
D-5: Paruchuri Bhusaiah, S/o. Appaiah (Co-Borrower) R/o.Dr.No.2-12-1, Ananthavarappadu Village, Vatti Cherukuru Mandal, Guntur - 522 017.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION
WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **29-07-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలం, చింతలపూడి గ్రామ కాపురస్తురాలు **(లేటు) కటికల విజయభాస్కరరావు గారి భార్య విజయ రాచెల్** ఇందు మూలముగా యావన్మమంది ప్రజానీకానికి బహిరంగముగా తెలియచేయునది ఏమనగా. **ది.30-01-2020**న మా అత్తగారైన **కటికల** విశ్రాంతమ్మ, భర్త. ఏసుదాసు గారు చింతలపూడి గ్రామ సర్వే నెం.**350-1లో** య **0.32** సెంట్లు, సర్వే నెం. **266-6లో 75-31**చ.గ నివేశన స్థలమును కలిగియుండి వారి కుమారుడు, నా భర్తగారైన **కటికల విజయభాస్కరరావు, తండ్రి ఏసుదాసు** గారి పేరిట రిజిష్టరు దఖలు దస్తావేజు నెం. **152/ 2010**రీత్యా చెందచేసినారు. ఆ తదాది షెడ్యూలు దాఖలాస్తి నా భర్తగారి మరణానంతరం వారి భార్యనైన నాయొక్క స్వాధీన హక్కు భుక్తంలో కలదు.
ది.25-06-2024న సదరు దస్తావేజు పోటోస్టాట్ కాపీలు అవసరమై మా గ్రామము నుండి పొన్నూరు పట్టణమునకు వచ్చి పొన్నూరు ఐలాండ్ సెంటర్లోని ఫోటోస్టాట్ సెంటర్కు నడుచుకుంటు వెళ్ళుచుండగా పై దస్తావేజు జారిపోయినది. నేను వెతికనను, చుట్టుప్రక్కలవారిని విచారించినను సదరు దస్తావేజు కన్పించలేదు.సదరు దస్తావేజు ఎవరికైనను దొరికినయెడల ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చగలరని కోరటమైనది.

కటికల విజయ రాచెల్
సెల్ నెం.7620308089
చింతలపూడి, 09-07-2024

బహిరంగ ప్రకటన

నాళ్లయింటు గుంటూరు సిటీ,ఆర్.టి.సి.కాలనీ,గాంధీనగర్ 2వలైను కాపురస్తులు యర్రంశెట్టి బాలశౌరి గారి భార్య సామ్రాజ్యం గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, నాళ్లయింటు పేరుతో ది:11-01-2022న విక్రయ దస్తావేజు నెం:85/2022 రుగా యస్.ఆర్.ఓ.పెదకాకాని ద్వారా గుంటూరు డి., పెదకాకాని సబ్.డి, అగతవరప్పాడు గ్రామ డి.నెం:32 మింజుమలె య.2-64సెంట్లు భూమిలో వేయబడిన ప్లాట్లలో ప్లాటు నెం.814లో దక్షిణపు దరి,ప్లాటు నెం.819లో దక్షిణపు దరి వెరశి ఏకఖండంగా ఉన్న చ.గ.176లు ఖాళీ నివేశన స్థలము కొనుగోలుచేసినారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ దస్తావేజుతో పాటు, దాని లింకు విక్రయ దస్తావేజు నెం:3836/2018 యస్.ఆర్.ఓ.పెదకాకాని మరికొన్ని డాక్యుమెంట్లను తీసుకోని ది:08-07-2024న తాడికొండ యస్.ఆర్.ఓ.నందు పని నిమిత్తం, వెళ్ళి జిరాక్స్ కోసం చూసుకోనగా కనిపించలేదు. ఆ చుట్టూ ప్రక్కల ఎంత వెతికిన దొరకలేదు. కావున సదరు దస్తావేజు దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్ నందు అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తావేజును ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపిన నాళ్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుటమైనది.

T.V. శేఖర్, అడ్వకేట్
ప్లాటు నెం.103, సాయి వైష్ణవి టవర్స్, మిలటరీ ఆసుపత్రి దగ్గర, షాదిఖాన రోడ్, రవీంద్ర నగర్,గుంటూరు-6, సెల్:9985650495

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

ఉద్యోగులు ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలి : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 25 వేల మంది ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరికి రెండు నెలలుగా (మే నెల, జూన్ నెల)జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి పోటు శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండల విద్యా వనరుల కేంద్రంలో పని చేస్తున్న అటెండర్, యం.ఐ.యస్ కోఆర్డినే టర్స్, అకౌంటెంట్స్, ఆర్ట్, క్రాఫ్ట్ టీచర్లు కస్తూరీబాగాంధీ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపల్స్, టీచర్స్ సిబ్బంది అందరూ ఇరవై వేల మందికి పైగా వుంటారని వారి కుటుంబాలు ఈ జీతాలపై ఆధారపడి ఉంటాయన్నారు. కుటుంబ ఖర్చులు పిల్లల చదువు ఫీజులు భారంగా మారాయని వారు కోరుతు న్నారన్నారు. 9వ తేదీ దాటినా ఇప్పటికి జీతాలు జమ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి చొరవ చూపించి వారికీ జీతాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, జిల్లా కౌన్సిలర్ షేక్ జమీర్ బాషా, సీనియర్ నాయకులు చావలి మల్లేశ్వరరావు, చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వద్లాన జయప్రకాష్, పట్టణ నాయకులు ఇనకోల్లు అంకమ్మారావు, పి సాగర్ బాబు, కె ఏడుకొండలు, యం చిన వేంకట స్వామి, సొమ్లు నాయక్, అట్లూరి శ్రీనివాసరావు, ఫరిసా తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర-ఈపూరు : గ్రామాలలో రోడ్ల అభివృద్ధికి, పారిశుధ్య పనులకు, మంచినీటి సౌకర్యాలు కల్పించడంలో తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఈపూరు మండలం, వనికుంట గ్రామంలో గ్రావెల్ రోడ్డు నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొట్టమొదటిసారిగా వనికుంట గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రావెల్ రోడ్డు శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టి జేసీబీతో పనులను ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామా లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తుందని, ఉచిత ఇసుకను అందిస్తున్న సీఎం చంద్ర బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం గ్రామాభివృద్ధికి చేస్తున్న చేయూత కార్యక్రమాలను గ్రామంలో పార్టీలకు అతీతంగా గ్రామాభి వృద్ధికి గ్రామస్తులంతా సహకరించాలని ఆయన ఆకాంక్షిం చారు.

సీఎం చంద్రబాబు నిర్ణయం అభినందనీయం

విశాలాంధ్ర-మాచర్ల : పేద ప్రజల ప్రగతికి ఏపీ కూటమి ప్రభుత్వం ఇసుక ఫ్రీ విధానాన్ని అమలులోకి తీసుకురావడం శుభ పరిణామమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే జేబీఆర్ మాట్లాడుతూ ఇసుకను సులభతరం చేస్తున్నామంటూ నాటి జగన్ ప్రభుత్వం ప్రజలను దోచుకుందన్నారు. దీంతో ఐదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా గృహ నిర్మాణాలు జరగకపోవడంతో సుమారు 20 లక్షల మందికి పైగా ఉపాధి కరువై కార్మికులు రోడ్డునపడ్డారన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధ నలకు అనుగుణంగా పర్యావరణం దెబ్బతినకుండా ఇసుకను అందిస్తామ న్నారు. కలెక్టర్ జాయింట్ కలెక్టర్లు, ఆర్డీవోలు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇసుక వినియోగం ఎక్కువ అవుతుందని తద్వారా మోటార్ ఫీల్డ్ యజమానులకు కూడా లాభం చేకూరనుందని తెలిపారు.

అగస్టు 15న 'రాష్ట్ర స్థాయి సినీ గీతాల పోటీలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : భారతీ సాంస్కృతిక సంగీత కళావేదిక సేవా సదన్ ఆధ్వర్యంలో అగస్టు 15 గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక అమరావతిరోడ్డులోని శ్రీ గుంటూరు అన్నదాన సమాజం ఆడిటోరియం నందు వర్ధమాన గాయనీ, గాయకులకు రాష్ట్ర స్థాయి సినీ గీతాల పోటీలు (2 తెలుగు రాష్ట్రాలు) జరగనున్నాయని సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. భారతీ కళావేదిక గౌరవాధ్యక్షులు భాష్యం రామకృష్ణ, కళావేదిక చీఫ్ అడ్వైజర్, మాజీమంత్రి డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ జ్యోతి ప్రజ్వలన చేస్తారన్నారు. కళావేదిక ప్రధాన కార్యదర్శి యర్రగోపు నాగేశ్వరరావు సభ ప్రారంభకులుగానూ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నిమ్మల శేషయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించనున్నారని పేర్కొన్నారు. గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా రూ. 8వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6వేలు, తృతీయ బహుమతిగా రూ.4వేలు, ప్రత్యేక బహు మతులుగా రూ.3వేలు, రూ.2వేలు, రూ.1500, రూ.1000ల చొప్పున నలుగురికి, రూ.500 చొప్పున ఐదుగురికి ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే వారు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని, పోటీదారులు తప్పనిసరిగా రెండు సోలో సాంగ్స్ పాడాలని, కమర్షియల్ గాయనీ, గాయకులను ఈ పోటీల్లో పాల్గొనేందుకు అనుమతించ బడరని పేర్కొన్నారు. ఎంట్రీ ఫీజు రూ.500లు చెల్లించాలని, మిగతా వివరాలకు 9440109795 నెంబర్‌ను సంప్రదించాలని వెల్లడించారు.

కూటమి అభ్యర్థుల విజయంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్, నారా లోకేష్ ఎమ్మెల్యేలుగా విజయం సాధించి మంత్రులైన శుభ సందర్భంగా మంగళగిరి మండలం, ఎర్రబాలెం గ్రామంలో జనసేన పార్టీ వీర మహిళా కోఆర్డినేటర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం ఎన్‌డీఏ కూటమి విజయాన్ని పునస్కరించుకుని శివాలయం, ఆంజనేయ స్వామి, సాయిబాబా ఆలయాలలో స్వామివార్లకు అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. 101 కొబ్బరికాయలు కొట్టి, పట్టు వస్త్రాలు సమర్పించి, తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంటూరు జిల్లా నాయకులు, మంగళగిరి నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, వీర మహిళలు, ఎన్‌డీఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఇసుకను ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం 43 జీఓతో ఫ్రీ స్యాండ్ పాలసీ తీసుకువచ్చి నిర్మాణ రంగానికి పూర్వ వైభవం తేవటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఉచిత ఇసుక పంపిణీలో భాగంగా మార్కాపురం రోడ్డు భ్రమరా టౌన్‌షిప్ వద్ద నిలువ ఉంచిన ఇసుకను మంగళ వారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఉచిత ఇసుక విధానం తీసుకురావటం పట్ల చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రజల ందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ప్రభు త్వంలో జగన్ రెడ్డి ఇసుకను సామాన్య ప్రజలకు అందని వ్వకుండా నూతన పాలసీతో ఇసుక దోపిడీ చేసి వేల కోట్లు దోచుకున్నాడని విమర్శించారు. ఉచిత ఇసుక విధా నంతో భవననిర్మాణ రంగంపై ఆధారపడి ఉన్న 40 లక్షల కుటుంబాలకు న్యాయం జరిగిందన్నారు. ఉచిత ఇసుక పంపిణీలో ఎక్కడైనా అక్రమాలు జరిగితే ఉపేక్షిం చేది లేదని, ప్రభుత్వం ఇస్తున్న ఫ్రీ ఇసుకను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాదినేని ఆంజనేయులు, ముత్తినేని ఏడు కొండలు, కర్లకుంట వెంకట నరసయ్యలు పాల్గొన్నారు.

చేపలు అమ్మానికి అనుమతి ఇవ్వాలి : బూదాల శ్రీను

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణం సమీపంలోని గుండ్లకమ్మ వాగులో చేపలు పట్టుకొని వినుకొండ పట్నంలో అమ్ముకోటానికి వస్తున్న చిరు వ్యాపారులను కొంతమంది వ్యాపారస్తులు వీరికి తీవ్ర ఆటంకాలు కలిగిస్తూ, మీరు వినుకొండలో చేపలు అమ్మటానికి వీలులేదని, అట్లా మీరు చేపల అమ్మితే మీరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని, అట్లాంటి ఇబ్బందులు లేకుండా వినుకొండ పట్నంలో ఈ చిరు వ్యాపారులు వ్యాపారం చేసుకోవడానికి కొంత స్థలాన్ని కేటాయిం చాలని వినుకొండ మునిసిపల్ డీఈఓ వెంకయ్యకి మున్సిపల్ ఆర్ఐకి సీపీఐ పార్టీ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అణగారిన వర్గాలు వారి తాతలు, ముత్తాతలు కాలం నాటి నుండి గుండ్లకమ్మ వాగులో చేపలు పట్టుకొని పట్నంలో చేపలు అమ్ము కుంటూ వారి కుటుంబాన్ని పోషించు కుంటూ ఉండేవారని అదే పద్ధతిలో ఈరోజు మరి కొంత మంది చేపలు పట్టుకొని అమ్ముకుంటున్నటువంటి వారిపైన వ్యాపారస్తులు వీరిని ఆటంకపరుస్తూ పలు రకాలుగా వీరిని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉండటం సరైన పద్ధతి కాదని, వీరు చాపలు పట్టుకొని అమ్మటం తప్ప మరొక పని వీరికి తెలియదు. కాబట్టి, ప్రభుత్వం వారు వీరికి రక్షణ కల్పించి పట్నంలో కొంత స్థలాన్ని వీరు వ్యాపారం చేసుకోవ డానికి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు". ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, మల్లికార్జున, రత్తమ్మ, సుబ్బులు, రామయ్య, ఏడు కొండలు, గాలయ్య, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-వినుకొండ : కూటమి ప్రభుత్వం 43వ జీవో ద్వారా ఇసుక ఫ్రీ చేసినందుకు తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఏనుగు పాలెం రోడ్డు సెంటర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున్‌రావు, సీపీఐ సీనియర్ నాయకులు మున్సి పల్ మాజీ వైస్ చైర్మన్, తాపీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్య క్షులు సంగ్రపాటి సైదా హాజరయ్యారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫ్లెక్సీలకు పాలాభి షేకం చేసిన అనంతరం. ఎమ్మెల్యే జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు మేనిఫెస్టోలో అంశాలన్నీ ఒక్కొ క్కటి అమలు చేస్తున్నారన్నారు. గత ఐదేళ్లలో గృహ నిర్మాణాల పనులు కుంటుబడ పోయి బిల్డర్స్, తాపీ కార్మిక రంగం కుదేలైంది అన్నారు. అలాగే సంగ్ర పాటి సైదా మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వినకొండలో తాపీ వర్కర్స్ పనులు లేక పలు ఇబ్బందుల పాలై ఇతర ప్రాంతాలకు వేరువేరు పనులు చూసుకున్నారని సైదా అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పి. అయూబ్ ఖాన్, షమీంఖాన్, పీవీ. సురేష్ బాబు, గంధం కోటేశ్వరరావు, ఎస్.కె అజీజ్, టీడీపీ, జనసేన నాయకులు, అలాగే తాపీ వర్కర్స్ యూనియన్ నేతలు గుర్రం ఎల్లమంద, ఎమ్మెల్యే జీవిని, మాజీ ఎమ్మెల్యే మక్కెనను శాలువాలతో, పూలమాలలతో సత్కరించారు.

ఉద్యానవన పంటల సాగుతో ఆర్థికాభివృద్ధి

విశాలాంధ్ర-శావల్యాపురం: ఉద్యానవన పంటల సాగుకు ప్రభుత్వం ఎన్నో రకాల రాయితీలను అందిస్తూ రైతులను ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వమందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఉద్యానవన పంటల సాగుతో రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించాలని వినుకొండ హార్టికల్చర్ అధికారి షేక్ నబీరసూల్ అన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ హార్టికల్చర్ ద్వారా చిన్న, సన్నకారు రైతులతో పాటు పెద్ద రైతులకు కూడా ప్రభుత్వం రాయితీలు అందిస్తుంద న్నారు. ఉద్యానవన పంటలను సాగు చేయదలచిన రైతులు రైతుభరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకొంటే అధికారులు క్షేత్రస్థాయిలో పొలాలను పరిశీలించి అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. హార్టికల్చర్ ద్వారా మామిడి, జామ, బత్తాయి, నిమ్మ, దానిమ్మ, సీతాఫలం, నేరేడు, డ్రాగన్ ఫ్రూట్ పండ్ల తోటలకు మొక్కల ఖర్చు, నిర్వహణ ఖర్చులో 40శాతం రాయితీని అందిస్తామన్నారు. మల్లె, బంతి, చామంతి, కనకాం బరం పూలతోటల పెంపకానికి కూడా 40 శాతం రాయితీలు అందిస్తామన్నారు. శాశ్విత పందిరి నిర్మాణం చేసి పండించే కూరగాయలు కాకర, బీర, సొరకాయ తోటలకు నిర్వహణ ఖర్చులో 50శాతం అంటే సుమారు రూ.లక్ష వరకు రాయితీని అందిస్తామన్నారు. ప్రతిఏటా హార్టికల్చర్ ద్వారా సుమారు 20వేల ఎకరాల్లో రైతులు పండ్లు, కూరగాయలు, పూలు, మిరప తోటలను సాగుచేస్తున్నారని, వర్షాభావ పరిస్థితుల వల్ల ఈ ఏదాది ఉద్యానవన పంటలసాగు పెరిగే అవకాశముందన్నారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వైఎస్సార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : తెలుగు ప్రజల హృదయాల్లో వైఎస్ రాజశేఖర్ రెడ్డిది చెరగని ముద్ర అని వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. అవర్ స్టేట్ అవర్ లీడర్, ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి అధ్యక్షతన గుంటూరులోని ఒక హోటల్‌లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఫణీంద్రరెడ్డి, చాందిని, ఐజాక్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు

- అనుమతి పత్రాలు లేని రూ.15లక్షల విలువగల విత్తన అమ్మకాలు నిలిపివేత

విశాలాంధ్ర-రెంటచింతల: ఎరువులు విత్తనాలు పురుగుమందు విక్రయాల్లో అక్రమాలను అరిక ట్టేందుకు రాష్ట్ర వ్యవసాయ కార్యాలయం, విజి లెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మంగళవారం రెంటచింతలలో ముమ్మర తనిఖీలు నిర్వహిం చారు. తనిఖీలలో పాల్గొన్న సిహెచ్ శ్రీనివాసరావు డీడీఏ, విజిలెన్స్ ఎస్ఐ రామచంద్రయ్య పలు ఎరువు,విత్తన, పురుగుమందు విక్రయ దుకాణాల్లో రికార్డులు సరిగా నిర్వహించకపోవడం, బిల్లులు సరిగా ఇవ్వకపోవడం, సరైన అనుమతి పత్రాలు లేని తదితర కారణాలతో రూ.15 ,07,400లు విలువగల విత్తనాలను, రూ.98 వేలు విలువ గల ఎరువులను గుర్తించి అమ్మకాలు నిలుపుదల చేశారు. అనంతరం డీలర్లకు పలు సూచనలు చేశారు. బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్‌ను ఎప్పటికప్పుడు తప్పనిసరిగా అప్ డేట్ చేయాలని, రైతులకు రసీదు ఇచ్చినప్పుడు తప్పనిసరిగా సంతకం తీసుకోవాలని సూచించారు. ఏ కంపెనీల విత్తనాలు ఉన్నాయో వాటి యొక్క సోర్స్ సర్టిఫికెట్, విత్తనాలు ఎక్కడి నుంచి వచ్చాయో వాటి యొక్క ఇన్వాయిస్ తప్పనిసరిగా ఉండాలని డీలర్లకు సూచనలు చేశారు. తనిఖీలలో వారి వెంట ఏవో వరలక్ష్మి, స్థానిక మండల వ్యవసాయ శాఖ అధికారి బ్రహ్మారెడ్డి తదితర వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నూతనంగా నో బ్లడ్ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి డోలాస నగర్‌లో మంగళవారం నూతనంగా నో బ్లడ్ హాస్పిటల్‌ని డాక్టర్ ప్రవీణ్ రాజ్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ రాజ్ మాట్లాడుతూ సర్జరీ లేకుండా రక్తం లేని వైద్యాన్ని అందించ డమే తమ లక్ష్యమని అన్నారు. బీపీ, డయాబెటిస్, థైరాయిడ్ లాంటి ఏ జబ్బు అయినా ఆరు నెలల్లో పరిష్కారం చేస్తామని అన్నారు. ఏ జబ్బు అయినా ఆరు నెలలకు మించి మందులు వాడకూడదనే సత్యాన్ని గ్రహించాలని అన్నారు. ఒక్క రోజులోనే సిటి స్కానింగ్, ఎక్సరే, రక్త పరీక్షలు, గర్భిణీ స్కానింగ్, పరీక్షలు నిర్వహిం చి ఇంటికి పంపడం జరుగుతుందని అన్నారు. అన్ని రకాల మందులపై 25 శాతం డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గుండె పక్కన కొవ్వు పేరుకుపోవడం వాటిని మందుల ద్వారా నయం చేయబడతాయని తెలిపారు. ప్రత్యేకమైన చికిత్సలు అందించబడ తాయని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఫిజిషియన్ అసిస్టెంట్ డాక్టర్ ఆశా రాణి, నో బ్లడ్ హాస్పిటల్ డైరెక్టర్ షేక్ ఫిరోజ్ బాబు, చైర్మన్ పి.లారెన్స్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

11న జగన్నాథ రథయాత్ర

విశాలాంధ్ర-మంగళగిరి : ఇస్కాన్ మంగళగిరి వారి ఆధ్వర్యంలో తొలిసారిగా జగన్నాథ రథయాత్ర ఈ నెల 11వ తేదీ గురువారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక బస్టాండ్ నుంచి ప్రారంభమవు తుందని బాపూజీ ఎడ్యుకేషనల్ అకాడమీ చైర్మన్, న్యాయవాది యర్రాకుల తులసిరామ్ తెలిపారు. మంగళవారం నగరంలోని బాపూజీ విద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తులసి రామ్ మాట్లాడుతూ ఈ రథయాత్ర ముగింపు బాపూజీ విద్యాలయంలో జరుగుతుందని సాయంత్రం 5 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు అభిషే కాలు పూజాహారతి, భగవద, సందేశాలు, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఇస్కాన్ మంగళగిరి శాఖ నిర్వాహకులు సువర్ణ శ్రీనివాస్ దాసు మాట్లాడుతూ దేశ విదేశాల్లో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఇప్పటికే మూడువేల జగన్నాథ రథయాత్ర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ రథయాత్రను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభోత్సవ చేస్తారని, ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖరరావు,11వ తేదీన జరిగే రథయాత్ర సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. మంగళగిరి పిరమిడ్ ధ్యాన మందిర కేంద్రం నిర్వాహకులు ఆకురాతి శంకర్రావు, బలరామ్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాజా తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ నగర్‌లో డయేరియా ఉధృతం

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: లెనిన్ నగర్, మారుతి నగర్ ప్రాంతాలలో రోజురోజుకు డయేరియా ఉధృతం అవుతుంది. గత ఐదు రోజులుగా డయేరియా ప్రబలిన సంగతి తెలిసిందే. జిల్లా వైద్యాధికారి పరిశీలించి అపరిశుభ్రంగా ఉన్నటువంటి కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించి నప్పటికీ నేటికీ అవి కార్యరూపం దాల్చలేదు. మున్సిపల్ అధికారులు ఆసుపత్రి పరిసరాలలో హడావుడి చేస్తున్నారు తప్ప కాలనీలలోని వీధులలో ని కాలువలలో పేరుకుపోయిన మురుగును తీయకపోవడం గమనార్హం. దీనిపై కాలనీ వాసులు మునిసిపల్ అధికారులపై తీవ్ర అగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. క్లోరినేషన్ చేసిన నీటిని బాధితులకు అంది ఇవ్వాల్సి ఉండగా పంపు హౌస్ నుండి ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న డయేరియా బాధితులను మంగళవారం గురజాల ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి సందర్శించారు. డయేరియా బాధిత పేషెంట్ల యొక్క వివరాలు తెలుసుకొని, వారిని పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి వైద్యులతో మాట్లాడటం జరిగింది. డయేరియా నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పిడుగురాళ్ల మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి లెనిన్ నగర్‌లో పూర్తిస్థాయిలో శానిటేషన్ చేసి, ప్రజలకు డయేరియా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రక్కల ఉన్నటువంటి హోటళ్లను మూసి వేయించవలసిందిగా మునిసిపల్ శాఖ అధికారులకు సూచించారు.

డయేరియాతో మృతి చెందిన ఆంజనేయులు : ప్రజా సంఘాలు నివాళి

పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్ కాలనీకి చెందిన వాచ్మెన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యులు తిరుమల కొండ ఆంజనేయులు డయేరియా లక్షణాలతో సోమవారం సాయంత్రం మృతి చెందాడు. ఎంతోకాలంగా పిడుగురాళ్ల సున్నపు బట్టీలలో వాచ్మెన్ కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించి ఆఖరి వరకు బాధ్యతగా యూనియన్‌లో కమిటీ సభ్యునిగా పనిచేసిన కార్మిక వర్గ నాయకుడు ఆంజనేయులు గత 3 రోజులుగా వాంతులు విరోచనాలతో అనారోగ్యానికి గురై సకాలంలో సరి అయిన వైద్యం అందక మృతి చెందడంపై ఎంసిపిఐ జిల్లా అధ్యక్షులు ఓర్సు కృష్ణ, పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాసరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి జె కృష్ణా నాయక్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మృతదేహాన్ని సందర్శించిన ప్రజాసంఘాల నాయకులు ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. సకాలంలో సరియైన వైద్యం అందక మృతిచెందిన కార్మిక వర్గ నాయకులు ఆంజనేయులు కుటుంబానికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ట్రేడ్ యూనియన్ నాయకులు వీర్లంకయ్య, కోటేశ్వరరావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ హాస్టల్ ఎమ్మెల్యే పరిశీలన

విశాలాంధ్ర-నరసరావుపేట: పట్టణంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌ను ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థు లతో కలిసి భోజనం చేసారు. హాస్టల్‌లోని ప్రతి గదిని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బం దులు చెప్పాలని, వాటికి పరిష్కరించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. ఆహారం నాణ్యత సరిగా లేకపోవడం, డైనింగ్ హాల్లో సదుపాయాల లేమీ పై సిబ్బందిని నిలదేశారు. డైనింగ్ హాల్లో టేబుల్స్, కుర్చీలు, వసతి గదుల్లో ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఎమ్మెల్యే అరవింద బాబు ఆదేశించారు.

డయేరియాపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని కొండలరానిపాలెం గ్రామంలో గల పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు డయేరియా (అతి సారవ్యాధి)ని అరికట్టడం కార్యక్రమం పై అవగాహన సదస్సును మంగళ వారం స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ డయేరియా ముఖ్యంగా చిన్నపిల్లలకు వస్తుందని, కలుషిత మంచి నీరును తాగడం వలన డయేరియా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు కేవీ కృష్ణారావు, ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు సుకన్య, రత్న భాస్కరరాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రమైన పెద కూరపాడు మండల పరిధి లోని75 తాళ్లూరు సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో బుధవారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోషకలతో కూడిన అల్పాహారాన్ని అందించడం శుభపరిణీమని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యనిపుణులు డాక్టర్ ఆదిత్య అన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి ఆరోగ్య కేంద్రాలలో ఎన్నారై భాను ప్రకాష్ సేవలు కొని యాడారు. ఈ కార్యక్రమంలో మొగులూరు ఫౌండేషన్ ప్రతినిధులు కుంచనపల్లి కిరణ్ కుమార్, కొండవీటి ప్రసాద్, వైద్య బృందం, అహ్మద్, అప్పారావు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వజ్రగిరి జెస్టిస్‌కు "గౌరవ డాక్టరేట్"

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండకు చెందిన ప్రముఖ జాతీయ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ తన నలభై సంవత్సరాల చిత్రకళా ఆధ్యాత్మిక, సేవా రంగాలలో సాధించిన 52 అవార్డులు రివార్డులు ఎన్నో చిత్రాలు రికార్డులు సర్టిఫికెట్స్‌ను థీసిస్‌గా సమర్పించి లోగోస్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ వారి ద్వారా గౌరవ డాక్టరేట్ పొందారు, యూనివర్సిటీ కి చెందిన బిషప్ మోసెస్ గత ఆదివారం ఉదయం వినుకొండ విచ్చేసి జెస్టిస్ అవార్డులు, చిత్రాలు తదితర విశేషాలు పరిశీలించి ఎఫ్రాయిము చర్చిలో ఏర్పాటు చేసిన సభలో గౌరవ డాక్టరేట్ ను అందజేశారు. ఈ విషయమై పలువురు పట్టణ రాజకీయ ప్రముఖులు, కవులు, కళాకారులు, పాస్టర్ లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు జెస్టిస్ ను అభినందించారు.

విత్తనాల అమ్మకాలు నిలుపుదల

విశాలాంధ్ర-కారంపూడి: పట్టణంలోని విత్తనాల దుకాణాలకు చెందిన రూ 7,65,600లు విలువ కలిగిన అనుమతి లేని విత్తనాలను అమ్మ కుండా నిలుపుదల చేసినట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. మంగళవారం పట్టణంలో విత్తన దుకాణాలను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పిబి వెంకటేశ్వరరావు బృందం తనిఖీలు నిర్వహించింది. ప్రభుత్వ అను మతి లేని 114 కేజీవ ప్రత్తి విత్తనాలు, 5.73 కేజీల మిర్చి విత్తనాలు, రూ 25,834లు విలువ కలిగిన పురుగుమందులను వాటి అమ్మకాలను నిలుపుదల చేశామ న్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎస్ఐ రవికుమార్, పిడుగురాళ్ల ఏడిఎ శ్రీకృష్ణదేవరాయులు, ఏవో బి యలమందారెడ్డి పాల్గొన్నారు.

క్రమశిక్షణ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సీసీది ప్రముఖ పాత్ర

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఎన్‌సీసీ జేడబ్ల్యూ అండ్ జేడీ ఎంపికలు మంగళవారం పాఠశాల ఆవరణలో నిర్వహించినట్లు గుంటూరు 25(ఏ) బీఎన్ ఎన్‌సీసీ యూనిట్ వారు తెలిపారు. దీనిలో 60 మంది విద్యార్థులు పాల్గొనగా 31 మంది ఎంపికైనట్లు స్కూల్ ఎన్‌సీసీ ఆఫీసర్ షేక్ నాగులు మీరా తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో హవల్దార్‌లు బి.శ్రీనివాసుల్, సీహెచ్ చిరంజీవి, నాయక్ సుబేదార్ జితేందర్ సింగ్‌లు పాల్గొన్నారు. యువత క్రమశిక్షణ, దేశభక్తి గల పౌరులుగా అభివృద్ధి చేయడంలో ఎన్‌సీసీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఇది పూర్తి చేసిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి తెలిపారు. పీసీ చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు వీరికి సహకారం అందించారు.

వ్యాపారస్తులను మోసం చేస్తున్న గుర్తుతెలియని వ్యక్తులు

విశాలాంధ్ర-మంగళగిరి : వ్యాపారస్తుల ఫోన్ పే క్యూఆర్ కోడ్‌పై గుర్తుతెలియని వ్యక్తులు వారి ఫోన్ పే క్యూఆర్ కోడ్ స్టిక్కర్ అంటించి వ్యాపారస్తులను కొత్త తరహాలో మోసం చేస్తున్న వైనం. మంగళగిరి పట్టణంలోని అన్నపూర్ణ డీలక్స్, పాత కూరగాయల మార్కెట్ వద్ద గత నాలుగు రోజులుగా జరుగు తుంది. ఇప్పటికే కొందరు వ్యాపారస్తులు లక్షల రూపాయలకుపైగా దోపిడీకి గురయ్యారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నాలుగు రోజులుగా మంగళగిరి పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్, పాత కూరగాయల మార్కెట్ సెంటర్‌లో వ్యాపారస్తులు తమ కార్యకలాపాలు ముగించుకొని ఇంటికి వెళ్తున్నారు. ఆ తరువాత రాత్రి సమయాలలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు బయట గోడలకు, బోర్డులకు, వ్యాపారస్తులు అంటించిన ఫోన్ పే క్యూఆర్ కోడ్‌ను స్కానర్లపై, గుర్తుతెలియని వ్యక్తులు వారి ఫోన్ పే క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను అంటించి వెళ్ళి పోతున్నారు. ఉదయం యధావిధిగా షాపుకు వచ్చిన వ్యాపారస్తులు తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారు. ఫోన్ పే చేసి కస్టమర్లు వెళ్లిపోతున్నారు. ఇది గమనించకపోవడంతో వ్యాపారస్తులు తమ ఖాతాలోకి డబ్బులు రావడం లేదని వాపోతున్నారు. తీరా ఎందుకు రావడం లేదని చూసుకో వడంతో గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ పే క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను వారి స్టిక్కర్లపై అంటిస్తున్నట్లు వారు గుర్తించారు. దీనిపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక అయోమయ పరిస్థితిలో వ్యాపారస్తులు ఉన్నారు. ఇదే కొనసాగితే మా పరిస్థితి ఏమిటి అని పలువురు వ్యాపారస్తులు ఆందోళన చెందుతు న్నారు. ఇది ఇక్కడితో ఆగుతుందా ఇంకా విస్తరిస్తుందా అనే భయంతో వ్యాపారస్తులు ఉన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.